# యాదవుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారాయణపేట, అక్టోబర్ 25: యాదవ కులస్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే ఎస్. రాజేం దర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ శివారులోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ యాదవ కులస్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద ఎత్తున మద్దత్తు తెలపడానికి వచ్చిన యాదవులకు ప్రత్యేక ధన్యావాదాలు తెలుపు తున్నానన్నారు. యాదవ కులం నీతి నిజాయతీ ఉన్న కుల మనే విషయాన్ని చరిత్రనే చెబుతుందన్నారు. ఏ పని చేసి నా యాదవులతో మొదలు పెట్టాలనేది మాకు సెంటిమెంట్‌గా ఉందన్నారు. యాదవులు ధర్మానికి దగ్గరలో ఉంటారని, దానికి ఉదాహరణ శ్రీకృష్ణుడని తెలిపారు. ఇప్పటి వరకు నేను కూడా ధర్మాన్ని, నీతి, నిజాయతీ తప్ప లేదన్నారు. తాను కష్టపడి పని చేశానని, దానికి భగవంతుడి ఆశీర్వాదం ఉందన్నారు. తెలంగాణ రాకముందు, వచ్చాక ప్రజల జీవన విధానం ఎలా ఉందో ఆలోచించాలన్నారు. గత ప్రభుత్వాలు యాదవుల సంక్షేమాన్ని గుర్తించలేదన్నారు. మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో యాదవ కులస్థులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### ప్రతికార్యకర్తకు అండగా ఉంటా..

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఎమ్మెల్యే రాజేం దర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ శివారులోని పార్టీ కార్యాలయంలో పట్టణంలోని 21వ వార్డు మేదరి(మహేంద్ర)సంఘం నాయకులు 80 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే రాజేం దర్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ పని చేస్తుందని, పార్టీలో ఉన్న పాత, కొత్త వారు సమిష్టిగా పనిచేసి బీఆర్‌ఎస్‌కు హ్యాట్రిక్ విజయం అందించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకన్నను దర్శించుకున్న జోగుళాంబ డీఐజీ చౌహాన్



డీఐజీని శేషవస్త్రాలతో సత్కరిస్తున్న దృశ్యం

పాలమూరు, అక్టోబర్25: మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారిని జోగుళాంబ జోన్ డీఐజీ ఎల్ఎన్. చౌహాన్ కుటుంబ సమేతంగా బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త అళహరి మధుసూదన్‌కుమార్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనాంతరం వారిని స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించి ఆలయ చరిత్ర గురించి వివరించారు. కార్యక్రమంలో అర్చకులు, రూరల్ ఎస్సై వెంకటేశ్వర్లు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## చెక్‌పోస్టుల్లో నిరంతర పర్యవేక్షణ

- కలెక్టర్ శ్రీహర్ష



కంట్రోల్ రూంలో సీసీ కెమెరాల పనితీరు పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, అక్టోబర్ 25: డబ్బు, మద్యం పంపిణీని అరికట్టేందుకు అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి చెక్ పోస్టు వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టిక్స్ సర్వేలైన్, వీడియో సర్వేలైన్ బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అభ్యర్థుల తరపు వారు ఓటర్లను మభ్యపెట్టేలా ప్రయత్నిస్తే ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నియమావళి పాటించడంపై రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామన్నారు. సీ విజిల్ యాప్ ఫిర్యాదులపై వెంటనే స్పందించాలన్నారు. 18 ఏళ్ళు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఈనెల 31లోగా అవకాశం ఉందని, అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేసేందుకు ఆరోగ్యం సహకరించని దివ్యాంగులు, 80 ఏళ్ళు పూర్తయిన వయోవృద్ధులు, ఆరోగ్యం సహకరించని మంచానికి పరిమితమైన వారి కోసం ఫారం 12 ద్వారా ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగానికి అంగీకార పత్రం తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రచారాలు, సభలు, సమావేశాలు, ర్యాలీల అనుమతి కోసం సువిధ యాప్‌లో ఆన్‌లైన్‌లో దరకాస్తు చేసుకుంటే అనుమతులు మంజూరు చేస్తామన్నారు. ఎస్‌డీసీ రాజేందర్ గౌడ్, సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

## ప్రజలకు భరోసా కల్పించడమే లక్ష్యం

- అదనపు ఎస్పీ నాగేంద్రుడు

కోస్గి, అక్టోబర్ 25 : వచ్చేనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల సందర్భంగా ఎస్పీ యోగేశ్ గౌతమ్ ఆదేశాల మేరకు కోస్గి పట్టణంలో సీఐ జనార్దన్ ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర సాయుధ బలగలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అదనపు ఎస్పీ నాగేంద్రుడు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు ఎవరు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు భద్రత భరోసా కల్పించడానికి, వర్గ బేధాలు లేకుండా సాయుధ పోలీస్ బలగలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. కోస్గి పోలీస్ స్టేషన్ వద్ద ఫ్లాగ్ మార్చ్‌ను ప్రారంభించగా శివాజీ చౌరస్తా, రామాలయం, సయ్యద్‌పాహడ్, ఎస్సీ కాలనీ, జాంధ్ర కమ్యూనిటి హాల్, వివేకనంద చౌరస్తా వరకు కొనసాగింది. కార్యక్రమంలో ఎస్సైలు శ్రీనివాసులు, నరేశ్, కేంద్ర సాయుధ బలగాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొడంగల్‌లో కాంగ్రెస్‌పార్టీ కనుమరుగు

- ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కోస్గి, అక్టోబర్ 25 : కొడంగల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగైపోతుందని, ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కోస్గి మండలంలోని బలభద్రాయపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకలు టీ.కృష్ణారెడ్డి, బాలకృష్ణా రెడ్డి, మాధుసూదన్ రెడ్డి, హనంతు, చెన్నప్ప, జితేందర్, చంద్ర య్య, శ్రీను, ఆనంద్ గౌడ్, కిష్టప్ప, కృష్ణ నాయక్, మదరప్ప, వెంకటయ్యతో పాటు 70మంది ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి సమక్షంలోబీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభు త్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్శితులై కాంగ్రెస్ నాయకులంతా బీఆర్‌ఎస్ లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మధుకర్‌రావు, జెడ్పీటీసీ ప్రకాశ్ రెడ్డి కార్యకర్తలు, నా యకలు తదితరులు పాల్గొన్నారు.

## మ్యానిఫెస్టోకు విశేష స్పందన

- ఎమ్మెల్యే సతీమణి స్వాతిరెడ్డి



ప్రచారం చేస్తున్న స్వాతిరెడ్డి

నారాయణపేట, అక్టోబర్ 25: సీఎం కేసీఆర్ విడుదల చేసిన బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తున్నదని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 14వ వార్డులోని సుభాష్ రోడ్డు, కుమ్మరివాడలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ మరోసారి బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టాలని కోరారు. బీఆర్ ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే రైతుభీమా తరహాలో అర్హులైన వారికి కేసీఆర్ భీమా అందించనుందన్నారు. గత పదేండ్లలో పట్టణంలో ఊహించని స్థాయిలో అభివృద్ధి జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిందని, సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలే బీఆర్ ఎస్‌ను గెలిపిస్తాయన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి రాజేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, 15వ వార్డు కౌన్సిలర్ రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పట్నంను భారీ మెజార్టీతో గెలిపించాలి



మద్దూర్ మండలంలో ప్రచారం చేస్తున్న నాయకులు

మద్దూర్ (కొత్తపల్లి) అక్టోబర్ 25: కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం మరోసారి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సి.వెంకటయ్య అన్నారు. బుధవారం మండలంలోని మద్దూర్ పట్టణంలో, భూనీడ్, నిడ్జింత, కొమ్మూర్, కాజీపూర్ తది తర గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి పట్నం నరేందర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



పేట మండలంలో ప్రచారం చేస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్, అక్టోబర్ 25: పేట మండలంలోని బోయిన్‌పల్లితండా, బోయిన్‌పల్లి, చిన్నజట్రం, శేర్నపల్లిలో పేట బీఆర్‌ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి మద్దతుగా బీఆర్‌ఎస్ నాయకులు ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికి తిరుగుతూ బీఆర్ ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను వివరించారు. మళ్లీ పేట ఎమ్మెల్యేగాఎస్.రాజేందర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి, మండల అధ్యక్ష,కార్యదర్శులు వేపూరి రాములు,రవీందర్‌గౌడ్,రైతు సమన్వయసమితి జిల్లా సభ్యులు కోట్ల జగన్మోహన్‌రెడ్డి,మైనార్టీ మండల అధ్యక్షుడు అలీశేర్,యూత్ అధ్యక్షుడు మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### దామరగిద్ద మండలంలో...

దామరగిద్ద, అక్టోబర్ 25: మండంలోని లోకుర్తి గ్రామంలో మాజీ సర్పంచ్ సుదర్శన్ అధ్వర్యంలో బుధవారం ఎమ్యేల్యే ఎస్ఆర్‌రెడ్డి తరపున ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా యన మాట్లాడుతూ గ్రామంలో మురుగుకాల్వల పరిస్థితి చాలా ఘోరంగా ఉండేది, కాని ఎమ్యేల్యే ఎస్ఆర్‌రెడిక్ష నిధులు మంజేరి చేయడం మూలంగా అంతర్గత మురుగు కాల్వలు నిర్మించడం వలన గ్రామం పరిశుభ్రంగా మారిందని అన్నారు.గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనుల కోసం ఎస్ఆర్‌రెడ్డి ని ఘనంగా గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బసంత్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.